వార్త , శనివారం, ఫిబ్రవరి 27, 2016

ఉత్తమ పాఠశాలల ఎంపికకు విద్యాశాఖ సర్వే

పచ్చదనం, పరిశుభ్రత వంటి వంద ప్రశ్నలతో విద్యాశాఖ ప్రణాళిక

డిప్యూటీ డిఇఓ, ఎంఇఓ, మండల విద్యాధికారులతో నివేదికలు

త్వరలో అన్ని పాఠశాలల్లో ఏడాదికి 200 చొప్పున ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త: తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు అసౌకర్యాలకు నిలయంగా ఉంటాయని..నాణ్యమైన విద్యను అందించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతుంటాయి. విద్యా ప్రమాణాలు సరిగా లేవని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లోనే పిల్లలను చేరుస్తున్నారు. దీనివల్ల గతంలో వందలాది మంది విద్యార్థులతో కళకళలాడిన పాఠశాలలు నేడు వందమంది కంటే తక్కువ విద్యార్థులు గల పాఠశాలలు కూడా ఉన్నాయి.

ఒకవైపు ప్రైవేటు పాఠశాలల్లో డిజిటల్ పాఠాలు, విద్యార్థులకు హైటెక్నాలజీలో సౌకర్యాలు ఉంటాయని ప్రచారం చేస్తోన్నాయి. ఈ దశలో చాలామంది తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా సర్కారు పాఠశాలను పటిష్టంగా చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే 'బెస్ట్ ఎడ్యుకేషన్, స్కూల్, మొత్తం అభివృద్ధిలో ఉత్తమమైనది అన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల్లో డిజిటల్ పాఠాలను ప్రారంభించింది. అన్ని పాఠశాలలకు ప్రొజెక్టర్లు, కంప్యూటర్లను పంపిణీ చేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పకడ్బందీగా డిజిటల్ పాఠశాల బోధించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నారు.

విద్యార్థులకు పాఠ్యాంశాలపై అవగాహన కలిగే విధంగా రూపొందించిన సీడీలను పాఠశాలలకు పంపిణీ చేయనుంది. డిజిటల్ పాఠాలతో పాటు ఇకనుంచి అన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే పాఠశాలల్లో మంచినీరు సదుపాయాలతో పాటు మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం వంటివి నిర్మించింది. అయితే అన్ని సౌకర్యాలు గల వాటిని ఉత్తమ పాఠశాలలుగా ఎంపిక చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు విద్యాశాఖ నన్నద్దమవుతోంది. రాష్ట్రంలో మొత్తంలోని ప్రాథమిక పాఠశాలల, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు దాదాపు లక్ష వరకు ఉన్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలతో పాటుసౌకర్యాలు విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఫలితాలు, స్వచ్ఛ పాఠాలు, పచ్చదనం, పరిశుభ్రత వంటి 100 ప్రశ్నలతో కూడిన ప్రొఫార్మాను రాష్ట్ర విద్యాశాఖ రూపొందించింది. దీన్ని రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు సరఫరా చేసింది.

పాఠశాలలపై సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు డిప్యూటీ డీఈఓ, మండల విద్యాధికారులు (ఎంఈఓ) బాధ్యత అప్పగించారు. అదే మండలంలోని పనిచేస్తున్న ఎంఈఓలతో కాకుండా పక్కనున్న మండలాల ఎంఈఓలతో ఈ సమాచారాన్ని సేకరిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు నివేదికల ఆధారంగా ఉత్తమ పాఠశాలను ఎంపిక చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లాలోని ప్రతి సంవత్సరం 200 ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వీటిలో ప్రతి మండలంలో రెండు ఉన్నత పాఠశాలలు, ఒకటి ప్రాథమికోన్నత పాఠశాలలు, మూడు ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేయనున్నారు. ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు కూడా విద్యాశాఖ చర్యలు తీసుకుంటుంది.

ఉత్తమ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. సంవత్సరానికి 200 చొప్పున అన్ని పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈవిధానం ద్వారా తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోంటున్నారు.

స్మృతి ఇరానీ వ్యాఖ్యలపై అట్టుడికిన రాజ్యసభ

క్షమాపణలకు ప్రతిపక్షం పట్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త: దుర్గాదేవిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి స్మృతి ఇరానీ వ్యవహారంపై రాజ్యసభ అట్టుడికింది. జేఎన్‌యూలో విద్యార్థులు మహిషాసురుడి సంబరాలు చేసుకోవడం దారుణమని స్మృతి గురువారం రాజ్యసభలో వ్యాఖ్యానించారు. విద్యార్థులు దుర్గాదేవిని అవమానించారని మంత్రి తన ప్రసంగంలో ఆరోపించారు. దీనిపై మంత్రి క్షమాపణలు చెప్పాలని ప్రతిపక్షాలు పట్టుపట్టడంతో శుక్రవారం సభా కార్యక్రమాలు స్తంభించాయి. దుర్గాదేవిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో మంత్రి స్మృతి ఇరానీ ఎట్టకేలకు స్పందించారు. ఈ అంశంపై

SREE SAI EDUCATIONAL SOCIETY
NH-5, Chapuram Road, Srikakulam - 532001
SREE SAI DENTAL COLLEGE & RESEARCH INSTITUTE
Approved by DCI/Govt. of India
Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada
ADMISSIONS TO MDS COURSES - MANAGEMENT QUOTA
Eligible candidates seeking admissions into MDS courses under MANAGEMENT QUOTA for the academic year 2016-17 are hereby informed to approach the college authorities for application form on any working day from 27 February 2016 to 08 March 2016 during working hours of the college or visit www.ssdcri.com
Last Date for receiving filled in applications is 08 March 2016 before 16-00 Hrs.
Note: For details of admission policy, seats available in MANAGEMENT QUOTA, fee structure and other relevant information, kindly visit to college or visit www.ssdcri.com
Date : 27-02-2016
Sd/- Chairman



PRINCIPAL
SREE SAI DENTAL CO
SRIKAKULA